
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శుక్రవారం 9 జనవరి 2025

# జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెరగాలి







పుట్టపర్తి, జనవరి 8 (అనంత ప్రభ)
జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీ), మోడల్ స్కూళ్లు, గిరిజన సంక్షమ రెసిడెన్షియల్ స్కూళ్లు, మహాత్మ జ్యోతిబాపూలే బిసి సంక్షమ (ఎంపీజె) స్కూళ్లలో విద్యా ప్రమాణాలు పెరిగేలా బాధ్యతాయుతంగా కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో.. జిల్లాలోని కేజీబీవీ, మోడల్ స్కూళు,, గిరిజన సంక్షమ రెసిడెన్షియల్ స్కూళ్లు, మహాత్మ జ్యోతిబాపూలే బి బి సి సంక్షమ (ఎంపీజే) స్కూళ్ల నిర్వహణపై జేసీ అధ్యక్షతన సమగ్ర సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ... విద్యార్థులకు అందిస్తున్న వసతులు, భోజన నాణ్యత, పాఠ్యబోధన స్థాయి, హాజరు నమోదు, భద్రతా చర్యలు, పారిశుధ్యం, విద్యుత్, తాగునీటి సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బాలికల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పాఠశాలల్లో విద్యార్థుల హాజరు తగ్గకుండా పర్యవేక్షణ పెంచాలని, విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. అలాగే కేజీబీవీలతో పాటు ఎంపిజే మరియు గిరిజన సంక్షమ రెసిడెన్షియల్ పాఠశాలల్లో సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే విధంగా తరచుగా తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. వసతి గృహాల్లో ఎలాంటి లోపాలు కనిపించినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ సమీక్ష సమావేశంలో డీఈవో కిష్టప్ప, కేజీబీవీ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దేవరాజు, బీసీ సంక్షమ శాఖ అధికారి జి రాజేంద్ర కుమార్ రెడ్డి, సంబంధిత ఎంఈఓలు, వసతి గృహాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర, సాగు ప్రోత్సాహమే లక్ష్యం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



పుట్టపర్తి, జనవరి 8 (అనంత ప్రభ)
జిల్లాలోని రైతులకు గిట్టుబాటు ధర, సాగు ప్రోత్సాహమే లక్ష్యం కావాలని.. ఆ దిశగా కార్యాచరణను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశంలో 2026ఉ27 సంవత్సరానికి జిల్లాలో సాగు చేయనున్న వివిధ పంటలకు అందించబోయే ఆర్థిక సహాయం, పంటల వ్యయ అంచనాలు, రైతులకు అందాల్సిన రుణ పరిమాణం, వడ్డీ భారం తగ్గింపు అంశాలపై విస్తృతంగా చర్చించారు. జిల్లాలోని వ్యవసాయ పరిస్థితులు, పంటల సాగు విస్తీర్ణం, దిగుబడుల ఆధారంగా రూపొందించిన ప్రతిపాదనలను పరిశీలించి రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీకి పంపేందుకు ఆమోదం తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన సమ-యంలో ఆర్థిక సహాయం అందేలా ప్రణాళికలు సిద్ధం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. పంటల సాగులో పెట్టుబడులు పెరుగుతున్న దృష్ట్యా రుణాలు సకాలంలో అందేలా బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అభ్యుదయ రైతుల సూచనలు కూడా విధాన రూపకల్పనకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యనిర్వాహక అధికారి కె. సురేఖ రాణి, ఎల్డిఎం రమణ కుమార్, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు, అభ్యుదయ రైతులు, పుట్టపర్తి సంఘం అధ్యక్షులు వెంకట రాముడు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం





యాడికి, జనవరి 8(అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల మండలాల్లోనూ సేవలు విస్తరిస్తూ ప్రజల మనసులు గెలుచుకుంటున్న యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఏడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం యాడికిలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి గుడి ఎదురుగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి భారీ స్పందన లభించింది. ఈ శిబిరంలో పెద్ద ఎత్తున రక్తదాతలు పాల్గొని తమ అమూల్య రక్తాన్ని దానం చేసి ఆపదలో ఉన్నవారికి ప్రాణదాతలుగా నిలిచారు. ఈ కార్యక్రమాన్ని యాడికి సీఐ శ్రీనివాసులు, ఎమ్మార్వో కే. ప్రతాప్ రెడ్డి, యాడికి మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టీడీపీ సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమ నాయుడు, టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆది తదితర ప్రముఖులు ప్రారంభించి రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మండలంలో నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. రక్తం అవసరమైనప్పుడు ఎంత దూరమైనా వెళ్లి అందించడం, నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం, ఉచిత కంటి, గుండె మొదలైన వైద్య శిబిరాలు నిర్వహించడం వంటి సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. అలాగే అంతిమ సంస్కారాల నిర్వహణలో తోడు లేని వారికి అండగా నిలిచి పార్థివ దేహాలను చివరి మజిలీకి చేర్చడంలో ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ దేవుడు తమకు తోడున్నంతవరకు సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ఎటువంటి అవాంతరాలు ఎదురైనా వెనకాడబోమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో యాడికిలో ఉచిత అంబులెన్స్, ఉచిత వైకుంఠ రథం, ఉచిత ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, నిధులు సమకూరగానే వాటిని ప్రజలకు ఉచితంగా అందిస్తామని తెలిపారు. అలాగే త్వరలో అవయవ దానం కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్నట్లు, ఆసక్తి ఉన్న అవయవ దాతలు సంప్రదించాలని కోరారు. ఈ రక్తదాన శిబిరంలో మొత్తము 79 మంది రక్తదాతలు రక్తదానం చేసినట్లు తాడిపత్రి సేవా బ్లడ్ సెంటర్ నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి సేవా బ్లడ్ సెంటర్ డాక్టర్ బి. వెంకట కిషోర్, నిర్వాహకులు పేరి అశోక్ కుమార్, పేరి విజయకుమార్, టెక్నికల్ సూపర్వైజర్ పవన్, సిబ్బంది వినయ్, రాంబాబు పాల్గొన్నారు. అలాగే మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు బండారు బాలకృష్ణ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, చందగాని ధ్రువ నారాయణ, చింతా నరసింహ, గాంధీజీ స్కూల్ రామమోహన్, సాకరే శంకరప్ప, బోయ అశోక్, హరీష్, టి లక్ష్మకాంతమ్మ, సిద్ధవటం తిరుమలరెడ్డి, పర్లపాటి మహేంద్ర, దాసరి ఆంజనే-యులు, ఏ.యుగంధర్, బి.ధనుంజయ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయము నందు మాతా శిశు మరణాల సమీక్ష సమావేశం







అనంతపురం, జనవరి 8 (అనంత ప్రభ)
జిల్లా వ్యాప్తంగా జరిగిన ఆరు శిశు మరణాలు మరియు రెండు మాతృ మరణాల పైన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డి యం హెచ్ గారు మాట్లాడుతు క్షత్ర స్థాయిలో వైద్య సిబ్బంది మాతా శిశు సంరక్షణ పై తీసుకుంటున్న చర్యల పై ఆరా తీశారు. గర్భిణీ సేవలు ప్రసవానంతర సేవలలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. బాలింత సంరక్షణ లో వైద్య సిబ్బంది సేవలు అందించాలని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న పరీక్షలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా సంబంధిత అధికారులు సమావేశాలు జరపాలని పేర్కొన్నారు. గర్భవతిగా ఉన్న సమయంలో అందాల్సిన సేవలు మరియు ప్రసవానంతర సేవలపై క్షత్ర-స్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మాతా శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఈ సమావేశం లో .డా.డేవిడ్ సెల్వ రాజ్,డిసి హెచ్ ఎస్, డా.పద్మశ్రీ, గైనకాలజిస్ట్ డా.సోమ శేఖర్ అనస్తీసియా,డా రాధిక పీడియాట్రిషన్, డా.నవీన్ కుమార్ పీడియాట్రిషన్ , డా.శశిభూషణ్ రెడ్డి డి ఐ ఓ , డా. శ్రీనివాస్ రెడ్డి డి పి ఎం ఓ ,డా. విష్ణుమూర్తి , ప్రమీలా దేవి, హేమలత పాల్గొన్నారు.

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ని కలిసిన అనంతపురం జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు

రాయదుర్గం, జనవరి 8 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారిని అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు పూల నాగరాజు గారు భేటీ అయ్యారు. విజయవాడలోని ఉండవల్లి లోగల ముఖ్యమంత్రి నివాసం నందు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గారు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారి అధ్యక్షతన జోనల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ గారు, జోనల్ ఇన్చార్జులు, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పూల నాగరాజు గారు, శ్రీధర్ చౌదరి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ గారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతంపై నూతన పార్లమెంట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ ఆదేశాలను, అజెండాలను పాటించాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ విజయం సాధించాలని సూచించారు. అనంతరం అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పూల నాగరాజు గారు, శ్రీధర్ చౌదరి గారు మంత్రి నారా లోకేష్ గారితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తమకు ఇలా తెలుగుదేశం పార్టీ బాధ్యతలు అప్పగించిన నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నారా లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. వారిని నారా లోకేష్ గారు అభినందించారు. అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం చేయాలని ఆయన వారికి సూచించారు





## శ్రీ మసూద్ స్వామి ఉరుసు కార్యక్రమంపై ప్రత్యేక సమావేశం

శింగనమల, జనవరి 8 (అనంత ప్రభ)
శింనమల మండల కేంద్రంలోని శ్రీ మసూద్ స్వామి కమ్యూనిటీ హాల్ నందు శ్రీ మసూద్ స్వామి ఉరుసు కార్యక్రమం విజయవంతం చేయడం కోసం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు వివిధశాఖల అధికారులు మరియు గ్రామస్తులు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశ-మునకు శింగనమల సీఐ కౌలుట్లయ్య, ఎంపీడీవో భాస్కర్ , డిప్యూటీ ఎంపీడీవో అక్బర్ ,విద్యుత్ శాఖ ఏఈ సుదర్శన్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి తిప్పేస్వామి,ఆర్ఐ భాను,మెడికల్ సిబ్బంది మరియు రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ, చెరువు ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ,దర్గా ముజావరీ దాదు,నూర్ మహమ్మద్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శింగనమల మండల కేంద్రంలో వెలసిన శ్రీ మసూదు స్వామి ఉరుసు కార్యక్రమం ఈనెల 16, 17,18 తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ ఉరుసు కార్యక్రమమునకు కుల,మతాలకతీతంగా మరియు మసూదు స్వామి వారి భక్తాదులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని వారు కోరడమైనది. ఈ ఉరుసు కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారులు మరియు అన్ని పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు,మండల ప్రజలు సహాయ సహకారాలు అందించి కార్యక్రమం జయప్రదం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు మసూద్ వలి డీలర్ ,అలీ భాష, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు వీరాంజనేయులు, స్కూల్ కమిటీ చైర్మన్ బోయ సురేష్ ,ఫీల్డ్ అసిస్టెంట్లు మహేష్ ,సురేష్, బోయ రాముడు, తదితరులు పాల్గొన్నారు



## యాడికిలో మినీ ఆరోగ్య కేంద్ర నిర్మాణ పనులు



యాడికి, జనవరి 8 (అనంత ప్రభ)

అందరికీ ఆరోగ్యం లక్ష్యంగా యాడికి మండల కేంద్రంలోని మార్కెట్ వీధిలో మినీ ఆరోగ్య కేంద్రాన్ని తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి గారు మంజూరు చేశారు. ఈ మేరకు భవన నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మినీ ఆరోగ్య కేంద్రం ఏర్పాటుతో స్థానిక ప్రజలకు మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. భవన నిర్మాణ పనులను టిడిపి సీనియర్ నాయకులు గొర్తి రుద్రమ నాయుడు, పట్టణ అధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణతో పాటు నరసింహ చౌదరి, ఉపేంద్ర, దాసరి చంద్ర, సుభహాన్ తదితరులు పర్యవేక్షంచారు. నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని వారు సూచించారు. మినీ ఆరోగ్య కేంద్రం ప్రారంభం ద్వారా యాడికి పట్టణ ప్రజలకు వైద్య సదుపాయాలు మరింత చేరువవుతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు

## అగాపే వృద్ధాశ్రమానికి వంటసరుకు పంపిణీ



యాడికి, జనవరి 8(అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలోని అగాపే వృద్ధాశ్రమానికి మండల కేంద్రానికి చెందిన కట్టెల డిపో జూటూరు బషీర్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆశ్రమంలో వంటకు అవసరమైన కట్టెలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలుసుకున్న బషీర్ రెండు ట్రాక్టర్ల కట్టెలను ఉచితంగా సరఫరా చేశారు. ఇదివరకూ కూడా ఎన్నో సందర్భాల్లో ఆశ్రమానికి కట్టెలను అందజేసిన బషీర్, దయా గుణంతో, సేవాభావంతో నిరంతరం సహకరిస్తున్నారని ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ తెలిపారు. వంట అవసరాల కోసం కీలకమైన కట్టెలను అందించడం ద్వారా ఆశ్రమంలోని వారి కష్టాలను తగ్గించినందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ మాట్లాడుతూ గొప్ప మనసుతో కట్టెలు అందిస్తున్న బషీర్ కి ఆశ్రమం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆశ్రమంలోని సభ్యులంతా ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు దేవుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షంచారు.

## ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించడమే లక్ష్యం



యాడికి, జనవరి 8 (అనంత ప్రభ )

ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి గారు నిరంతరం కృషి చేస్తున్నారని టీడీపీ నాయకులు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా యాడికి మండల కేంద్రం నుండి పెద్దపేట గ్రామానికి గండికోట పైప్‌లైన్ ద్వారా త్రాగునీరు అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో దెబ్బతిన్న పైప్‌లైన్‌ను పంచాయతీ సిబ్బంది మరమ్మతులు చేపడుతున్నారు. పనులు వేగంగా, నాణ్యతతో సాగుతున్నాయా అనే అంశాన్ని టిడిపి సీనియర్ నాయకులు గొర్తి రుద్రమ నాయుడు పరిశీలించారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలతో పెద్దపేట గ్రామానికి త్వరలోనే నిరంతర త్రాగునీటి సరఫరా అందుబాటులోకి రానుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ని కలిసిన అనంత జిల్లా టిడిపి అధ్యక్షుడు పూల నాగరాజు గారు



అనంతపురం, జనవరి 8 (అనంత ప్రభ)

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గారిని అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు పూల నాగరాజు గారు కలిశారు. నేడు విజయవాడలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో పల్లా శ్రీనివాసరావు గారిని జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు గారు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి రాష్ట్ర అధ్యక్షుడిని పూల నాగరాజు కలిశారు. జిల్లాలో పార్టీ బలోపేతం, రానున్న సార్వత్రిక ఎన్నికలపై ఇరువురు చర్చించుకున్నారు.




## తిమ్మాపురంలో రైతు సేవ కేంద్రంలో రైతు అవగాహన కార్యక్రమం




కూడేరు, జనవరి 8 (అనంత ప్రభ)

కూడేరు మండలం తిమ్మాపురం రైతు సేవ కేంద్రం నందు గురువారం రోజున డిఆర్సి ఏడిఏ శ్రీమతి పద్మలత రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఏడిఏ పద్మలత గారు మాట్లాడుతూ రైతులు మోతాదుకు మించి ఎరువులు వినియోగించకూడదని సూచించారు. అధిక ఎరువుల వినియోగం వల్ల పంటలకు నష్టం కలగడమే కాకుండా నేల సారత తగ్గే ప్రమాదం ఉందని వివరించారు. వేరుశెనగ, మొక్కజొన్న, శనగ పంటలలో అనుసరించాల్సిన సస్యరక్షణ పద్ధతులపై రైతులకు వివరించారు. అలాగే జీవ ఎరువులు, పచ్చి రొట్టె ఎరువుల వినియోగం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడి పంట దిగుబడులు పెరుగుతాయని తెలియజేశారు.

అనంతరం మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ యూరియా వినియోగం విషయంలో రైతులు సిఫారసు చేసిన మోతాదులు మాత్రమే ఉపయోగించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా వాడటం వల్ల పంటలు పడిపోవడం, తెగుళ్లు పెరగడం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. అలాగే కంది పంటకు సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) ద్వారా కొనుగోలు విధానం, నమోదు ప్రక్రియ, అవసరమైన పత్రాలపై రైతులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో రైతులు లక్ష్మనారాయణ, వెంకటప్ప, రఘువీర్ నాయుడు, సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే వ్యవసాయ విస్తరణ అధికారి మరియు గ్రామ వ్యవసాయ సహాయకుడు వి.ఏ.ఏ జయప్రకాశ్ నారాయణ్ పాల్గొని రైతులకు అవసరమైన సలహాలు అందించారు

## యాడికిలో మండల సర్వసభ్య సమావేశం





యాడికి, జనవరి 8 (అనంతప్రభ)

యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ భవనంలో మండల సర్వ సభ్య సమావేశం యాడికి ఎంపీపీ బొంబాయి ఉమాదేవి అధ్యక్షతన, ఎంపీడీవో వీర రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, పంచాయతీ సచివాలయ అధికారులు హాజరై తమ తమ శాఖలకు సంబంధించిన ప్రగతి వివరాలను సమగ్రంగా సమీక్షంచారు. ఈ సందర్భంగా యాడికి మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో రీ సర్వే కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. రైతుల భూమి సమస్యల పరిష్కారానికి ఈ రీ సర్వే ఎంతో ఉపయోగమని, రైతులందరూ ఈ సర్వే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల విద్యాధికారి కాశప్ప మాట్లాడుతూ మార్చి నెలలో జరగనున్న పదవ తరగతి పరీక్షల దృష్ట్యా ప్రభుత్వం రూపొందించిన నూరు రోజుల ప్రణాళికను మండలంలో సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రణాళిక ప్రకారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తూ విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని వివరించారు. ఈ సమావేశంలో అగ్రికల్చర్ అధికారి మహబూబ్ బాషా, పంచాయతీ అధికారి అరుణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు రామిరెడ్డి, వీణ, ఏపిఎం చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. మండల అభివృద్ధి లక్ష్యంగా సమన్వయంతో కలసి పనిచేయాలని ఎంపీపీ బొంబాయి ఉమాదేవి తెలిపారు

## నాన్నగారి స్మృతికి సేవామార్గం అనూష గారికి ఘన సత్కారం



రాయదుర్గం, జనవరి 8 (అనంత ప్రభ)

రాయదుర్గం పట్టణానికి చెందిన అనూష గారు నాన్నగారి గుర్తుగా శ్రీరామ్ ఫౌండేషన్ను స్థాపించి నిరంతరం సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

విద్య, ఆరోగ్యం, పేదల సహాయం వంటి రంగాల్లో ఆమె చేస్తున్న సేవలను గుర్తించి కళ్యాణదుర్గం పట్టణంలో వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ రామాలింగప్ప గారు, ఈశ్వర్ , రమేష్, ఉపాధ్యాయ, ఉపాధ్యేతర బృందం ఆమెను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా విద్యాసంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, స్వార్థం లేని సేవాభావంతో అనూష గారు చేస్తున్న కార్యక్రమాలు సమాజానికి ఎంతో ప్రేరణగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. ముఖ్యంగా యువత సేవా రంగంలో ముందుకు రావాలన్న ఆలోచనకు శ్రీరామ్ ఫౌండేషన్ కార్యకలాపాలు దిశానిర్దేశం చేస్తున్నాయని పేర్కొన్నారు.

సత్కార కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, విద్యార్థులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొని అనూష గారి సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా అనూష గారు మాట్లాడుతూ, నాన్నగారి ఆశయాలను కొనసాగిస్తూ సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తానని తెలిపారు

## యాడికి భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ కార్యక్రమం



యాడికి, జనవరి 8 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 4 ఆవరణలో ఉన్న భవిత కేంద్రంలో ప్రతి గురువారం మండల వ్యాప్తంగా ఉన్న విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని మండల విద్యాధికారులు ఎం. కాశప్ప, కె. సీతారామాంజనేయులు పర్యవేక్షంచారు. ఈ సందర్భంగా వారు కార్యక్రమ నిర్వహణ తీరును పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. ఫిజియోథెరపీ డాక్టర్ రాధ పిల్లలందరి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని, చికిత్స వివరాలు పరిశీలించారు. మండల వ్యాప్తంగా ఉన్న విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులు అందరూ ప్రతి గురువారం నిర్వహించే ఈ ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులతో పాటు ఐ.ఇ.ఆర్.పిలు రంగస్వామి రెడ్డి, నాగలక్ష్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. భవిత కేంద్రం ద్వారా ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు మెరుగైన సేవలు అందిస్తున్నందుకు అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీకి ఆహ్వానం..

రాయదుర్గం, జనవరి 8 (అనంత ప్రభ)

రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతోంది. రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 13వ తేదీ మంగళవారం పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొన దలచినవారు తమ వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఐసిడిఎస్ కార్యాలయంలో ఈ నెల 11వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలలోపు నమోదు చేసుకోవాలి. అభ్యర్థులు తమ పేరు, భర్త లేదా తండ్రి పేరు ఇంటి చిరునామాతో పాటు ఫోన్ నెంబర్ ను తప్పక కనపరచవలయును. 13వ తేదీ ఉదయం 8 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. రెండు గంటలపాటు కొనసాగే పోటీలలో 5ఐ5 అడుగుల కొలతల్లో ముగ్గులు వేయాల్సి ఉంటుంది. విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి రూ.20,000/-, రెండవ బహుమతి రూ.15,000/-, మూడవ బహుమతి రూ. 10,000/- లుగా ప్రకటించారు

## టిడిపి సీనియర్ నేత కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



కూడేరు, జనవరి 8 (అనంత ప్రభ)

రాష్ట్ర టిడిపి సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసుల కు గురువారం రోజున కూడేరు మండల పరిధిలోని జయపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కేబి.మద్రి స్వామి, కేజీబీవీ స్కూల్ కమిటీ చైర్మన్ అంపగౌని పరంధామా, గడిపూటి వీరాంజనేయులు ఆధ్వర్యంలో అనంతపురంలోని పయ్యావుల శ్రీనివాసులు తన స్వగృహంలోని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలవాల కప్పి పూల గుచ్చాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు జిల్లా ఉపాధ్యక్షులు కేబి. మద్రిస్వామి, కూడేరు కేజీబీవీ స్కూల్ కమిటీ చైర్మన్ పరంధామ, గ్రామ కమిటీ అధ్యక్షులు గడిపూటి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ తో నాటు కోళ్లు పంపిణి



ఆత్మకూరు, జనవరి 8 (అనంత ప్రభ )

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం లో మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చొరవ తో ఐకేపీ ద్వారా తండాలో నివసించే మహిళలకు 40యూనిట్ ల నాటు కోడిపిల్లా ల ను సబ్సిడీ తో పంపిణి చేసారు. పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్చంద్, ఏడి ప్రభాకర్, ఐకెపి ఏసి సుభద్రమ్మ, హిందూపురం పార్లమెంటు అధికార ప్రతినిధి శశాంక్ బాబు, భారీ పరిశ్రమల రాష్ట్ర డైరెక్టర్ వెంకట్ నారాయణ, ఆత్మకూరు ఎంపీడీవో లక్ష్మ నరసింహులు, ఏపీఎం పద్మావతి, వెటర్నరీ డాక్టర్ తేజస్విని,నాయకులు రవీంద్రారెడ్డి, సంళమ్మ, పోతన్న, మరియు వెలుగులీడర్ లక్ష్మదేవమ్మ, సీసీలు, ఆనిమేటర్లు వివో లీడర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఒక్కక్క యూనిట్,ధర ( దాన, మెడికల్ కిట్, 16,కోడిపిల్లలు కలిపి ) 6 వేలు సబ్సిడీ 3600, లభిదారుల వాటా 2400రూపాయలు పడుతుందని జేడీ తెలిపారు.

## టిడిపి సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసుల కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



కూడేరు, జనవరి 8 (అనంత ప్రభ)

రాష్ట్ర టిడిపి సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసుల కు గురువారం రోజున కూడేరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో అనంతపురంలోని పయ్యావుల శ్రీనివాసులు తన స్వగృహంలోని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలవాల కప్పి పూల గుచ్చాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లలితమ్మ, మండల తెదేపా నాయకులు జయప్రకాష్ గౌడ్, బాట వెంకటేశులు, ఎద్దుల సుధాకర్, అంకే బీమా, గొల్ల వెంకటేష్ యాదవ్, శివ నాయక్, సన్నీ రప్ప గారి నారాయణస్వామి, బోయ అక్కులప్ప, ఫీల్డ్ అసిస్టెంట్, చిన్న ఈశ్వరయ్య ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 24 నుంచి శ్రీ లక్ష్మ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు



యాడికి, జనవరి 8 (అనంత ప్రభ)

ఫిబ్రవరి 24 నుండి మార్చి 6 వరకు నిర్వహించనున్న శ్రీ శివలక్ష్మ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు యథావిధిగా జరుగనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నెలకొన్న చంద్రగ్రహణంపై భక్తుల్లో ఉన్న అపోహలపై గురువారం ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు పండితులతో చర్చించి శాస్త్రపరంగా పరిశీలించారు. చంద్రగ్రహణం పాక్షకంగా ఉన్నందున, స్వామివారికి కంకణధారణ జరిగినప్పటి నుంచి ఎటువంటి అశోచాలు వర్తించవని శాస్త్రం ప్రకారం నిర్ధారణకు వచ్చారు. అందువల్ల ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా బ్రహ్మోత్సవాలు, రథోత్సవం ఎటువంటి సందేహాలు లేకుండా ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు

## బండారు శ్రావణి శ్రీ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన డేగల కృష్ణమూర్తి



శింగనమల, జనవరి 8 (అనంత ప్రభ)

సింగనమల గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి నిట్టూరు శివాజీ బండి ఎరి స్వామి కొయ్యగూర పెద్దన్న ఫీల్డ్ అసిస్టెంట్ డేగల మల్లికార్జున డేగల హరీష్ చాకలి శంకర్ తదితరులు గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణిశ్రీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ శాల్వా మొమెంటుతో ఘనంగా సత్కరించడం జరిగింది

AP 4PG 9 - 1- 2026 friday qxp_Layout 1 09-01-2026 06:55 AM Page 3











## తలకాయ కూర వండడం రావడం లేదా? ఇలా అయితే సింపుల్



తలకాయ కూర మటన్ విభాగం కిందకే వస్తుంది. మేక, గొర్రెల తలలతోనే ఈ కూరను వండుతారు. అందుకే మటన్ తినడం వల్ల కలిగే లాభాలన్నీ ఈ కూర తిడనం వల్ల కలుగుతాయి. మటన్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మహిళలు అధికంగా తింటే మంచిది. వీరికి రక్తహీనత సమస్య అధికంగా ఉంటుంది. ఈ మటన్లో బి విటమిన్లు అధికంగా లభిస్తాయి.గర్భిణులు మటన్ తినడం వల్ల పుట్టబోయే బిడ్డకు చాలా లాభాలు కలుగుతాయి. మటన్లో ఉండే పొటాషియం రక్తపోటు, గుండెజబ్బులు, కిడ్నీ సంబంధ వ్యాధులు రాకుండా కాపాడతాయి. ఇందులో ఉండే కాల్షియం దంతాలు, ఎముకల గట్టిదనానికి సహకరిస్తాయి. తలకాయ కూర సులువుగా ఎలా వండాలో చూడండి.

%కావాల్సిన పదార్థాలు

తలకాయ మాంసం - అరకిలో
ఉల్లిపాయ - ఒకటి
అల్లం వెల్లుల్లి పేస్టు - రెండు స్పూన్లు
కారం - ఒక స్పూను
పసుపు - ఒక స్పూను
గరం మసాలా - ఒక స్పూను
కొత్తమీరు తరుగు - నాలుగు స్పూనులు
ధనియాల పొడి - ఒక స్పూను
ఉప్పు - రుచికి సరిపడా
కొబ్బరి తురుము - ఒక స్పూను
మిరియాల పొడి - అరస్పూను
(కొబ్బరి తురుము మీకు నచ్చితే వేసుకోవచ్చు. వేయకపోయినా రుచి బాగానే ఉంటుంది)

తయారీలో ఇలా

1. తలకాయ కూరను బాగా కడిగి పెట్టుకోవాలి.
2. ఉల్లిపాయలు నిలువుగా సన్నగా తురమాలి. స్టవ్ పై కుక్కర్ పెట్టి అందులో నూనె వేయాలి.
3. నూనె వేడెక్కాక ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి.
4. అల్లం వెల్లుల్లి పేస్టు కూడా వేయించాలి. పసుపు, కారం కూడా కలపాలి.
5. అందులో తలకాయ కూర వేసి మూత పెట్టి రెండు విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి.
6. స్టవ్ మీద మరో కళాయి పెట్టి కుక్కర్లోని కూరను ఇందులోకి మార్చాలి.
7. ఉప్పు కూడా వేసి కాసేపు ఉడికించాలి.
8. ముక్క 90 శాతం ఉడికిపోయాక మిరియాల పొడి, ధనియాల పొడి, గరం మసాలా, కొబ్బరి తురుము వేసి ఉడికించాలి. అప్పటికే కూర బాగా ఉడికి మంచి వాసన వస్తుంది.
9. స్టవ్ కట్టేశాక పైన కొత్తిమీర చల్లి సర్వ్ చేయాలి. నాన్ వెజ్ ప్రియులెందరికీ తలకాయ కూరంటే ప్రాణం. ప్రత్యేకంగా వండుకుని తింటారు. ఇలా వండుకుని తింటే చాలా టేస్టీగా ఉంటుంది.

## బేకింగ్ సోడాతో ఇలా చేస్తే ఫర్నీచర్‌పై మరకలు పోతాయి

ప్రతి ఇంట్లోనూ ఫర్నీచర్ ఉంటాయి. సోఫా, మ్యాట్రెసెస్, చైర్స్ ఇలా చాలా రకాలు ఉంటాయి. వీటిని క్లీన్ చేసేందుకు చాలా టిప్స్ పాటించాలి. దీని వల్ల సోఫాలు చక్కగా క్లీన్ అవుతాయి. మరి అలా ఎఫెక్టివ్‌గా ఎలా దులపాలో ఇప్పుడు చూద్దాం.

ముందుగా మ్యాట్రెసెస్, సోఫా ఇంట్లోని సోఫాని ముందుగా దుమ్మపోయేలా పొడి గుడ్డతో దులపండి. ఇంట్లో వాక్యూమ్ క్లీనర్ ఉంటే దానిని కూడా వాడొచ్చు.


దుమ్ము దులిపేటప్పుడు కేవలం ఫర్నీచర్ ముందుగానే కాకుండా, మూలలు, వెనకాల మొత్తంగా పూర్తిగా దులపండి.కొన్నింటికి పాకెట్స్ ఉంటాయి. వాటిని కూడా చక్కగా క్లీన్ చేయండి.

ఇప్పుడు గోరువెచ్చని నీటిలో కొద్దిగా వెనిగర్ వేసి అందులో క్లాత్‌ని ముంచి దానిని స్క్వీజ్ చేసి చక్కగా ఫర్నీచర్‌ని క్లీన్ చేయండి. దీని వల్ల ఫర్నీచర్ చక్కగా క్లీన్ అవుతాయి.

ఇత్తడి వస్తువులు కూడా..

ఇంట్లో ఇత్తడి వస్తువులు కూడా ఉంటాయి. ఇవి కూడా త్వరగా మసకబారిపోతాయి. వీటిని కూడా చక్కగా క్లీన్ చేసుకోవచ్చు. ఇందుకోసం అరకప్పు డిష్ వాష్, ఓ టీస్పూన్ ఉప్పు, కొద్దిగా పిండిని కలిపి వీటిపై చల్లి తేలిగ్గా క్లీన్ చేయొచ్చు. దీంతో వస్తువులు చక్కగా తెల్లగా మెరుస్తాయి.

ఉడ్ ఫర్నీచర్..



ఇక ఉడ్ ఫర్నీచర్‌ని తుడిచేందుకు పొడి వస్త్రాన్ని వాడండి. వీటిని మరింతగా మెరిసేలా చేయాలంటే వ్యాక్స్, పాలిష్ కూడా చేయొచ్చు.

వీటిమూలల్లో కర్పూరం, నాప్తలీన్ బాల్స్ వేయడం వల్ల అవి తేమని గ్రహించి పురుగు పట్టకుండా చూ-స్తాయి. కాబట్టి, రెగ్యులర్‌గా వీటిని చక్కగా ఇలా క్లీన్ చేసుకోవచ్చు.

అదే విధంగా, దుమ్ముని క్లీన్ చేయాలంటే డిష్ వాష్ తీసుకుని నీటిలో కలిపి అందులో సాఫ్ట్ క్లాత్‌ని ముంచి బయటికి తీసి పిండి తడి గుడ్డతో ఫర్నీచర్‌ని రుద్దాలి.

తర్వాత పొడిగుడ్డతో తుడిచి వీటిని చక్కగా తుడవండి.

ఇలా క్లీన్ అయిన ఫర్నీచర్‌ని పూర్తిగా ఆరబెట్టండి.

పాతపాలిష్‌ని తొలగించడం..

కొన్ని వస్తువులు పాత పాలిష్‌తో చూడ్డానికి అంత బాగుండవు. వీటిని క్లీన్ చేయాలంటే.. ముందుగా కొద్దిగా టీ బ్యాగ్స్ తీసుకుని వేడినీటిలో వేసి డికాషన్ చేయాలి. ఇది గోరువెచ్చగా అయ్యే వరకూ ఉంచి గుడ్డపై దీనిని పోస్తూ కొద్దికొద్దిగా తుడవాలి. టీ నుంచి వచ్చే టానిక్ యాసిడ్ వుడ్‌ని క్లీన్ చేస్తుంది.

మరకలు దూరమవ్వాలంటే..

## పైనాపిల్ హల్వా, ఇలా చిటికెలో చేసేయచ్చు



పైనాపిల్ పేస్ట్రీలు, కేకులు అంటే ఎంతో మందికి ఇష్టం. వాటి ఫ్లేవర్ మనసును లాగేస్తుంది. ఇంట్లోనే చాలా తక్కువ సమయంలో సులువుగా పైనాపిల్ హల్వాను చేసుకోవడం ఇక్కడ చెప్పాం. ఇది రుచితో పాటూ ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. పిల్లలకు చాలా నచ్చేలా ఉంటుంది దీని టేస్ట్. ఎలా చేయాలో చదవండి మరి.

కావాల్సిన పదార్థాలు

పైనాపిల్ ముక్కలు - రెండు కప్పులు
పంచదార - 200 గ్రాములు
కోవా - అర కప్పు
నెయ్యి - రెండు స్పూనులు
యాలకుల పొడి - ఒక టీస్పూను
జీడిపప్పులు - నాలుగు
కిస్‌మిస్‌లు - ఎనిమిది

తయారీ ఇలా

1. పైనాపిల్ పండ్లను చిన్న ముక్కలుగా కోసుకోవాలి.
2. ముక్కలు పొడిపొడిగా ఉండేలా చూసుకోవాలి. నీళ్లు ఉండకూడదు.
3. స్టవ్ పై కళాయి పెట్టి నెయ్యి వేయాలి. అందులో పైనాపిల్ ముక్కలను వేసి వేయించాలి.
4. ముక్కలు కాస్త వేగి మెత్తగా అవుతాయి. ఆ సమయంలో పంచదార, కోవా ముద్ద కూడా వేసి బాగా కలపాలి.
5. యాలకుల పొడి, జీడిపప్పులు తురుములు కూడా వేసి బాగా కలపాలి.
6. అంతా దగ్గరగా ముద్దలా అయ్యేదాకా కలియబెట్టాలి. స్టవ్ చిన్న మంట మీద ఉండేలా చూసుకోవాలి. లేకుంటే మాడిపోయే ప్రమాదం ఉంది. చివరగా కిస్‌మిస్‌లు చల్లి స్టవ్ కట్టేయాలి. అంతే టేస్టీ పైనాపిల్ హల్వా రెడీ అయినట్టే. మీరు వండుతున్నప్పుడే మంచి సువాసన వస్తుంది హల్వా.
7. ఒక ప్లేటులో పైనాపిల్ హల్వాను వేసి ముక్కలుగా కోసుకోవాలి.

తింటే ఎన్ని ప్రయోజనాలో...

పైనాపిల్ పండు కొయ్యడం కష్టమని చాలా మంది కొనడానికే ఇష్టపడరు. కానీ దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పండు ఒక్కసారి మూడు ముక్కల దాకా తినగలరు. ఆ తరువాత కొంచెం నాలుక పూసినట్టు అవుతుంది. అదే ఇలా హల్వా చేసుకుంటే ఎంతైనా తినేయగలరు. ఈ పండులో 85 శాతం నీరే. చక్కెర 13 శాతమే ఉంటుంది. వీటిలో %ూ, దీ, జ% విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. దీని తినడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు కూడా కరుగుతాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పండుకు కాస్త తేనె రాసుకుని తింటే శక్తి పెరుగుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి అనాస చాలా మేలు చేస్తుంది. ఈ పండు రసం గొంతు నొప్పిని తగ్గిస్తుంది. దీనిలో ఉండే పోషకాలు చర్మాన్ని మెరిపిస్తాయి. కంటి చూపును మెరుగుపరచడంలో కూడా ఇవి ముందుంటాయి.

## సమ్మర్‌లో మీ ఇల్లు ఇలా క్లీన్ చేస్తే అలర్జీలు దూరం..

ఇల్లు క్లీన్ చేయాలని అనుకుంటారు. కానీ, అనుకున్న విధంగా చాలా మంది క్లీన్ చేయలేరు. కిటికీలు, తలుపులు ఇలాంటివాటిని వదిలేస్తారు. అక్కడ దుమ్ము లేదని వదిలేస్తారు. కానీ, ఇది వదిలేసేంత ఈజీ కాదు. అక్కడ దుమ్ము పేరుకుపోయి ఇంటిని మురికిగా మారుస్తాయి. ఇంట్లో దుమ్ము, ధూళి పేరుకుపోవడం వల్ల ధూళి పురుగులు ఆ ప్రాంతంలో స్థిరపడతాయి. ఇవన్నీ కూడా దుప్పట్లు, దిండ్లు, సోఫా, ఇలా వాడే వస-్తువుల్లోకి చేరతాయి. దీంతో అలర్జీలు వస్తాయి. కంటికి కూడా కనిపించని ఇలాంటి చిన్న పురుగులు ఉబ్బసం, అలర్జీలకు కారణమవుతాయి.

ఎండాకాలంలో ఎక్కువగా..

మిగతా రోజులతో పోల్చితే ఎండాకాలంలో ఎక్కువగా దుమ్ము ఉంటుంది. ఈ సమయంలో ఇంట్లో దుమ్ము పేరుకుపోతుంది. కాబట్టి, ఈ సమయంలో రెగ్యులర్‌గా క్లీన్ చేయడం మంచిది.

ఇలా కాకుండా ఉండేందుకు..

మీరు కిటికీలు, తలుపులని రెగ్యులర్‌గా క్లీన్ చేయండి. కర్టెన్స్ కూడా క్లీన్ చేయడం మంచిది.

చాలా మంది కార్పెట్స్ వాడతారు. దీనిపై చాలా వరకూ దుమ్ము ఉంటుంది. ఇవి అటు నుంచి బెడ్స్ దాకా చేరతాయి. కాబట్టి, వీటిని కూడా మీరు రెగ్యులర్‌గా క్లీన్ చేయాలి.

పెంపుడు జంతువులు ఉంటే..


ఇంట్లో పెంపుడు జంతువులు పిల్లులు, కుక్కుల, ఇలా కొన్ని జంతువులు ఉంటే వాటి బొచ్చులో చాలా రకాల సూక్ష్మ క్రిములు ఉంటాయని గుర్తుపెట్టుకోండి. అందుకోసం వాటిని ఎప్పటికప్పుడు స్నానం చేయించడం, వాటి బొచ్చుని కట్ చేయడం చేస్తుండాలి.

ఇన్ని చేసినా కొన్నిసార్లు దుమ్ము, సూక్ష్మ క్రిములు పూర్తిగా పోవు. ఎప్పటికప్పుడు క్లీన్ చేయడమే వీటిని దూరం చేయడానికి ముఖ్య మార్గం.

అదే విధంగా, చాలా మంది పరుపులు వాడతారు. వీటిని ఎలా మెంటెయిన్ చేయాలో తెలియదు. వాటి కోసం వాక్యూమింగ్, బెడ్‌షీట్స్ రెగ్యులర్‌గా క్లీన్ చేయండి. దీని వల్ల అలెర్జీ కారకాలని దూరం చేయొచ్చు. వీటిని మీరు మీకు ఫ్రీగా ఉన్న రోజు చేయొచ్చు. అయితే, చాలా మంది దీనిని ఆదివారం రోజున పెట్టుకుంటారు. దీంతో ఆ రోజు కూడా వర్క్ చేసిన ఫీల్ వస్తుంది. అలా కాకుండా రోజు ఓ పావు గంట వారం పాటు ఒక్కో రోజు ఒక్కో రూమ్ అన్నట్లుగా చేయండి. మీకు అలసట ఉండదు.

దుమ్ము దులిపేందుకు..

ఇంట్లోని దుమ్ము దులిపేందుకు మీరు వాక్యూమ్ క్లీనర్ వాడొచ్చు. లేని వారు పొడి బట్టని తీసి దులపొచ్చు. ఇది క్లీన్ చేసిప్పుడు మీరు మాస్క్ వేసుకోవడం మంచిది. ఆ తర్వాత మైక్రో ఫైబర్ క్లాత్, దస్టర్‌తో ఓ సారి డీప్ క్లీన్ చేస్తే మంచిది.



AP 4PG 9 - 1- 2026 friday qxp_Layout 1 09-01-2026 06:55 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యాడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-వైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు పుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉ-ంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉ-ంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉ-ంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి-ప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com